నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com
అక్షరనిజం నగరనిజం
తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

సంపుటి : 12 | సంచిక : 253 | రంగారెడ్డి | ఎడిటర్ : ఏలె. పురుషోత్తం | 2 సోమవారం,డిసెంబర్,2024 | పేజీలు : 4+ | ₹ 3

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## మరికల్‌లోనే ఇంటిగ్రేటెడ్ పాఠశాలను ఏర్పాటు చేయాలి

**టిఆర్ఎస్ మండల నాయకులు వీర బసంత్ కుమార్**



నారాయణపేట,డిసెంబర్ 1,( నగర నిజం ):నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో నే ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను ఏర్పాటు చేయాలని టిఆర్ఎస్ మరికల్ మండల నాయకులు వీర బసంత్ కుమార్ అన్నారు.మరికల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను మరికల్ ఏర్పాటు చేయడం పట్ల విద్యార్థులకు మంచి సౌకర్యం ఉంటుందని ఆయన గుర్తు చేశారు. స్థానిక నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి గుర్తించి మరికల్ మండల కేంద్రంలోని పాఠశాలను ఏర్పాటు అయ్యేటట్లు చూడాలని ఆయన కోరారు. ఈ విలేకరుల సమావేశంలో టిఆర్ఎస్ నాయకులు కానుగంటి నారాయణ, పెంట మీది నర్సింలు, కొండన్న, మరికల్ మాజీ సర్పంచ్ జగదీష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడు గుమ్మడి నర్సయ్య నారాయణపేటకు రాక




నారాయణపేట, డిసెంబర్ 1,( నగర నిజం ):నారాయణపేట జిల్లా కేంద్రానికి ఇల్లెందు మాజీ శాసనసభ్యులు (5 సార్లు ఎమ్మెల్యే) గుమ్మడి నరసయ్య వస్తున్నారు. ఉదయం 12 గంటలకు నారాయణపేట మండలం అప్పిరెడ్డిపల్లి గ్రామంలో , మధ్యాహ్నం రెండు గంటలకు నారాయణపేట టౌన్ లో సిపిఐ ( ఎంఎల్) మాస్ లైన్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం లో పాల్గొంటారు. అదేవిధంగా దామరగిద్ద మండలం ఉడుమల్ గిద్ద గ్రామంలో సాయంత్రం 6 గంటలకు షహీద్ భగత్ సింగ్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొంటారు. అదే రకంగా సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కేజీ రామచంద్రారెడ్డి, కృష్ణారెడ్డి, హన్మేష్ చారి, జిల్లా కార్యదర్శి బి రాము, డివిజన్ కార్యదర్శి కాశీనాథ్, కాలేశ్వర్ అడ్వకేట్ , సలీం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు,పి వై ఎల్ రాష్ట్ర అధ్యక్షులు ప్రదీప్, పీడీఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు రామకృష్ణ, సబ్ డివిజన్ కార్యదర్శి కొండ నరసింహులు, ఇతర ప్రజాసంఘాల రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొంటారు. అరుణోదయ కళాకారుల కళారూపాలు ఉంటాయి. ఇట్టి కార్యక్రమాలకు నారాయణపేట జిల్లా మాస్ లైన్ పార్టీ కార్యకర్తలు ప్రజా సంఘాల కార్యకర్తలు పాల్గొనాలని కోరుతున్నాము.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

**ప్రతిభ కనబరిచిన విద్యార్థులు**



నారాయణపేట, డిసెంబర్ 1,(నగరనిజం): ప్రభుత్వ( గ్రౌండ్) ఉన్నత పాఠశాల నారాయణపేట లో డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ వారి ఉత్తర్వుల మేరకు 8 ,9,10 తరగతుల విద్యార్థులకు మన రాష్ట్ర ప్రభుత్వ చేపట్టిన ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు కార్యక్రమంలో భాగంగాతేదీ 01.12 .2024 రోజున 8,9,10వ తరగతుల విద్యార్థులకు (పునరుత్పాదక శక్తి వనరులు) అనే అంశంపై వ్యాసరచన పోటీలు ప్రభుత్వ ( గ్రౌండ్) ఉన్నత పాఠశాల నారాయణపేట వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది ఈ పోటీలలో మొత్తం విద్యార్థులు 25 మంది పాల్గొన్నారు. నారాయణపేట మండలంలోని అన్ని మేనేజ్మెంట్ లోని ఉన్నత పాఠశాల విద్యార్థులు ఈ వ్యాసరచన పోటీలలో పాల్గొన్న ఈ వ్యాసరచన పోటీలో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంస పత్రాలు మరియు మెమెంటోలను ఇవ్వడం జరిగింది.ప్రథమ బహుమతి బి సింధు 9వ తరగతి కోటకొండ, ద్వితీయ బహుమతి సి ఉష అశ్విని 10 వ తరగతి తృతీయ బహుమతిసిద్ర ఒనిసా 9 వ తరగతి కార్యక్రమంలో ఎస్. నాగార్జున రెడ్డి, మండల విద్యాధికారి శ్రీ బాలాజీ జిల్లా సైన్స్ అధికారి హెచ్ భాను ప్రకాష్ ప్రభుత్వ గ్రౌండ్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దత్తు రావు పి హెచ్ సి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శశి కుమార్ తిప్పన్న కురుమయ్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రైతు పండుగను విజయవంతం చేసిన నియోజకవర్గ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు

**మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి**



నారాయణపేట,డిసెంబర్ 1 (నగరనిజం):నారాయణపేట జిల్లాలోని మక్తల్ నియోజకవర్గ పరిపాలన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా, విలేకరుల సమావేశంలో పాల్గొన్న స్థానిక శాసనసభ్యులు శ్రీ డా. వాకిటి శ్రీహరి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు పండగ సమావేశంలో విజయవంతం చేసినందుకు మక్తల్ నియోజకవర్గ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.మాజీ జడ్పీటీసీ లక్ష్మారెడ్డి, మాజీ ఎంపిపి చంద్రకాంత్ గౌడ్ మరియు ముఖ్య నాయకులు. ఈ సందర్భంగా వారు నిన్నటి రైతు పండుగకు పెద్ద ఎత్తున విచ్చేసి సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## పదవివిరమణ పొందిన ఎస్ఐని సన్మానించిన కౌకుంట్ల మండల యువకులు



డిసెంబర్ 01(నగరనిజం ప్రతినిధి):ఉద్యోగ పదవి విరమణ సర్వసాధారణమని,శేషాజీవితం ఆనందంగా గడపాలని మహబూబ్ నగర్ జిల్లా కౌకుంట్ల మండలానికి చెందిన యువకులు అన్నారు.ఆదివారం కౌకుంట్ల మండలానికి చెందిన ఎస్ఐ బీచ్ పల్లి, పదవీ విరమణ సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కౌకుంట్ల మండల యువకులు మాట్లాడుతూ బీచుపల్లి చెదరని చిరునవ్వు, మృదు స్వభావి,ఎంతోమందికి తన వంతుగా సేవలు చేస్తూ, ధర్మబద్ధంగా, న్యాయం బద్ధంగా,నడుచుకుంటూ ఆపదలో ఉన్నవారికి సహాయ,సహకారాలు అందించేవారన్నారు.అనంతరం పదవి శుభాకాంక్షలు తెలిపి,వారిని శాలువతో ఘనంగా సన్మానించిన,టీచర్ అఖిల్ పాషా, డాక్టర్ నజీర్,కంప్యూటర్ ఫాసియొద్దీన్,మీడియా యాకూబ్, పోలీస్ వీరేశ్,సాయినాథ్,తదితరులు పాల్గొన్నారు.

## చిత్తనూరు ఇత్తనాల కంపెనీ ఎత్తివేయండి

**కంపెనీ దుర్వాసన భరించలేని గ్రామాలు**
**జూరాల విత్తనాల వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు కురువ వెంకటేష్**



నారాయణపేట,డిసెంబర్ 1,( నగర నిజం):నారాయణపేట జిల్లా మరికల్ మండల పరిధిలోని చిత్తనూరు విత్తనాల కంపెనీ నీ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఎత్తి వేయాలని జూరాల విత్తనాల మండల నాయకులు కురువ వెంకటేష్ డిమాండ్ చేశారు. ఆదివారం మరికెల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు దుర్వాసనతో మరికల్ చుట్టుపక్కల ఉన్న గ్రామాల ప్రజలు భరించలేకపోతున్నారని ఆయన గుర్తు చేశారు. కంపెనీ దుర్వాసనతో ప్రజలకుఅంటురోగాలు వస్తున్నాయని ఆయన గుర్తు చేశారు. చిత్తనూరు విత్తనాల కంపెనీని ఎత్తివేయాలని గతంలో పలు ఉద్యమాలు చేసిన నాయకులపై లాఠీ చార్జీలు చేయడం జరిగిందన్నారు. అమాయక ప్రజలపై నమోదు చేయడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. తప్పుడు కేసులను వెంటనే ఎత్తివేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విత్తనాల కంపెనీని వెంటనే మరికల్ మండలం నుండి ఎత్తివేయాలన్నారు. కంపెనీ ఎత్తివేయాలంటూ గ్రామాల వారీగా నిర్వహించేందుకు సిద్ధమవుతున్నామన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం నిర్మల్ జిల్లా బిలావత్ పూర్ గ్రామంలో ఇత్తనాల కంపెనీని ప్రజలు కలిసికట్టుగా అక్కడినుండి ప్రతిపక్షాల వారి ఆధ్వర్యంలో తొలగించేందుకు సిద్ధం చేశారన్నారనీ గ్రామంలో కూడా ఫార్మా కంపెనీ ప్రజల ఉద్యమంతో తొలగించడం జరిగిందన్నారు. చిత్తనూరి విత్తనాల కంపెనీ వెంటనే ఎత్తివేసేందుకు మరికల్ మండల ప్రజలు ప్రతిపక్ష నాయకులు ఏకమై తొలగించేందుకు సహకరించాలన్నారు.






నగరనిజం

2 సోమవారం,డిసెంబర్,2024

# ఆల్ ఇండియా లాన్ టెన్నిస్ పోటీల్లో తెలంగాణకు బంగారు పథకం





నారాయణపేట, డిసెంబరు 1,(నగర నిజం):బెంగళూరులో జరిగిన 25 వ ఆల్ ఇండియా నేషనల్ పోలీస్ లాన్ టెన్నిస్ డబుల్స్ లో భాగంగా తెలంగాణ రాష్ట్రం నుండి పోటీలో పాల్గొన్న మల్టి జోన్-1, ఇజీపీ శ్రీ చంద్రశేఖర్ రెడ్డి ఐపీఎస్ , నారాయణపేట జిల్లా అడిషనల్ ఎస్పీ ఎండీ రియాజ్ హుల్ హక్ లు లాన్ టెన్నిస్ ఫైనల్ లో స్వర్ణ పథకం సాధించడం జరిగింది. 50 ప్లేస్ లో తెలంగాణ జట్టుకు ఆంధ్ర ప్రదేశ్ జట్టు తో పోటీ పడగా ఫైనల్ లో విజయం సాధించారు.

# గ్రామాల అభివృద్దే ప్రధాన ధ్యేయం

**ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**



నగర నిజం తాండూర్ ప్రతినిధి డిసెంబర్ 1:యాలాల్ మండలం కమాల్ పూర్ గ్రామంలో "ప్రజాపాలన విజయోత్సవాల వేడుకల్లో" భాగంగా రూ.5 లక్షలతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన రూ.20లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం అలాగే రూ.8 లక్షలతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును స్థానిక నాయకులతో కలిసి తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ప్రారంభిచారు.అనంతరంకే. సంగీత నరసింహ రెడ్డి కి రూ.21,000/- సీఎంఆర్ఎఫ్ చెక్కును ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అందిచారు.

# అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద వితరణ



చౌటుప్పల్ డిసెంబర్ 1 (నగర నిజం) : చౌటుప్పల్ శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయం లో అయ్యప్ప దీక్ష మాలధారణ స్వాముల నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమం లో భాగంగా అనగా 11వ రోజు శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయం లో కార్యక్రమం నిర్వహించిన మార్గం బాగ్యమ్మ వారి కుమారుడు మార్గం శేఖర్ యాదవ్ అన్నప్రసాదం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్నదానం నిర్వాహకులు తొర్పునూరి నరసింహ సన్నిధానం గురుస్వాములు చెరకు అశోక్,చెవగొని మహేష్, ఐతగొని శ్రీను, సౌవ్వాజు మల్లేష్,కళ్లెం నాగరాజు, బత్తుల మల్లేష్, పోల్దాస్ రాజు,మారగొని గణేష్,చెరకు రాము, పబ్బు శ్రీకాంత్, మలిగె రవి, ఉష్కగుల శ్రీశైలం, మేకల అనిల్, దేశగొని రాజు, సన్నిధానం స్వాములు మీసాల శ్రీకాంత్, జగన్, చెరకు రాకేష్,మలిగె సాయి, మార్గం శేఖర్, మోహన్ కృష్ణ, మాదగోని స్వామి, హర్ష, ఆప్పిడి శేకర్, శివ, ఆందోజు సన్నిత్, కురకుల నాగరాజు,చెవగోని శ్రవణ్, సురేష్, శ్రీకాంత్, గుండు రాజు,గంట నరేందర్, సాగర్, ఉష్కాగుల బోసు, భాను కొండ శశి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఫ్రీ మెగా మెడికల్ క్యాంపు







శేరిలింగంపల్లి /నగర నిజం .. మియాపూర్ 108 డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ, యలమంచి ఉదయ్ కిరణ్ ట్రస్ట్ చైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్,టీం సభ్యులు మియాపూర్ డివిజన్ పరిధిలోని వీడియా కాలనీ నందు వివిధ హాస్పిటల్స్ సౌజన్యంతో ఉచిత మెగా మెడికల్ క్యాంపును నిర్వహించారు.ఈ మెడికల్ క్యాంపుకు ముఖ్య అతిధిగా తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ,శేరిలింగంపల్లి అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ ,కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ .బండి రమేష్ ,ఎంబీసీ చైర్మన్ జెరిపేటి జైపాల్ లు పాల్గొన్నారు. యలమంచి ఉదయ్ కిరణ్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు గా మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జెనరల్ సెక్రెటరీ గా సేవలందిస్తూ, ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పోయిన వేసవి కాలంలో చలి వేంద్రాలు, మజ్జిగ సెంటర్ లు, విద్యార్థులకు నోట్ బుక్ పుస్తకాలు ఉచితంగా అందిస్తూ నేడు మెగా మెడికల్ క్యాంపు నిర్వహించటం గొప్ప పరిణామం అని,ఇంతటి గొప్ప కార్యక్రమం చేపట్టడం చాలా ఆనందంగా ఉందని నిర్వాహకులను అభినందించారు. యలమంచి ఉదయ్ కిరణ్ తన టీం సభ్యులు వారి సేవలను ఇంకా విస్తృత పరిచి మంచి పేరు తెచ్చుకోవాలి అని ఆకాంక్షించారు.అనంతరం యలమంచి ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ మియాపూర్ డివిజన్ లో వివిధ రకములైన సేవా కార్యక్రమాలకి నాకు సహకరించి ప్రోత్సహిస్తున్న శేరిలింగంపల్లి నియోజాక వర్గ ఇన్చార్జి వి.జగదీశ్వర్ గౌడ్, కూకట్ పల్లి నియోజక వర్గ ఇన్చార్జి బండి రమేష్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి మా టీం తరుపున వారికి హృదయ పూర్వక కృతజ్ఞతలు అని ఈ సందర్భంగా తెలిపారు. సుమారుగా 500 లమంది వివిధ ఆరోగ్య పరీక్షలు ఈ క్యాంపులో చేయించుకున్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మువ్వా సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే వంశీ చంద్ రెడ్డి వీరమల్ల వీరేందర్ గౌడ్,బాలింగ్ యాదగిరి గౌడ్,మన్నేపల్లి సాంబశివరావు,పద్మిని ప్రియదర్శిని,నల్లమల రమేష్, దోర్నాల రవికుమార్ గౌడ్,రాంచందర్,బాలకృష్ణ,భరత్ శరత్,కృష్ణ, వంశీ, ప్రవీణ్, చారి,రమేష్, జగదీష్, వినోద్, వినయ్, శ్రీకాంత్, మధు, సాంబశివరావు,సదానంద్,ప్రణీత్,శివ, చరణ్,కిరణ్, నాగసాయి, సాయినిఖిల్, రాజేష్, రామ్,ప్రవీణ్, రాంబాబు,సత్యం,చిరంజీవి, కొల్లిశ్రీనివాస్, నవీన్,బాలమురళి,శేషు,రవీంద్ర,సత్య తదితరులు పాల్గొన్నారు.

# నిధుల కోసం సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్ అభివృద్ధికి నిధులు కేటాయించాలని సీఎంకు వినతి**

**సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి**



రాజేంద్రనగర్, డిసెంబర్ 1(నగరనిజం ప్రతినిధి):రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. నియోజకవర్గం అభివృద్ధి కోసం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. అభివృద్ధి కోసం సరిపడా నిధులు లేకపోవడంతో రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి చేపట్టలేకపోతున్నామని, ప్రధానంగా జీవో ట్రిబుల్ వన్ నిబంధనల కారణంగా ఈ ప్రాంతం అభివృద్ధికి నోచుకోవడం లేదని ఆయన ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ విజ్ఞప్తికి సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. నియోజకవర్గం అభివృద్ధి కోసం తప్పకుండా నిధులు మంజూరు చేస్తామని ఆయన భరోసా ఇచ్చారు.ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ఆర్ గణేష్ గుప్తా తో పాటు పలువురు నియోజకవర్గం నేతలు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయిలో జ్ఞాన నంది ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న జిల్లా వాసి ఎండి. మోసిన్

**- జిల్లా వాసులు,తోటి ఉపాధ్యాయుల నుండి కురుస్తున్న ప్రశంశల వర్షం**

**- అవార్డు పొందడం అదృష్టంగా భావిస్తున్నా: ఉపాధ్యాయుడు ఎండి. మోసిన్**





వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 1 నగర నిజం :వృత్తులన్నింటిలో అత్యుత్తమ వృత్తి ఉపాధ్యాయ వృత్తి, ఉపాధ్యాయుడు మరో బ్రహ్మ. అజ్ఞానాంధకారాన్ని తొలగించి బోధన వెలుగు కిరణాలతో విద్యార్థుల జీవితంలో ప్రగతి బాటలు వేసి జీవితపు ఉన్నత శిఖరాలకు అధిరోహింపజేసే శక్తి ఉపాధ్యాయుల సొంతం.అందులో కొందరు ఉపాధ్యాయులు మాత్రం ప్రపంచ పటం మీద కలకాలం నిలిచేందుకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థుల శ్రేయస్సు, సమాజ శ్రేయస్సుకు పాటుబడుతుంటారు.అలాంటి తపన కలిగిన ఉపాధ్యాయులలో ఒకరైన వికారాబాద్ జిల్లా వాసి ఎం.డి.మోసిన్ జ్ఞాన నంది ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకోవడం విశేషం.హైదారాబాద్ నగరంలోని త్యాగరాయ గాన సభ కళామందిరంలో ఆదివారం విద్య బోధనే దైవ ప్రార్థనగా భావిస్తున్న ఉపాధ్యాయులకు ఆర్ట్ ఆఫ్ లర్నింగ్ జ్ఞాన నంది ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షులు నాద మునుల రామారావు, ప్రధాన కార్యదర్శి అభినందన, పలువురు ప్రముఖులు ఉపాధ్యాయుడు ఎండి. మోసిన్ ఘనంగా సన్మానించి అవార్డును అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఉపాధ్యాయ వృత్తిలో భాగంగా బోధనా ప్రక్రియలో విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడం తో పాటు పేద విద్యార్థులకు చేయూతనందిస్తూ, వారిని మంచి మార్గంలో నడిపిస్తూ జ్ఞాన నంది ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందడం అభినందనీయం అన్నారు. ఇలాంటి ఉపాధ్యాయులు ఎందరికో ఆదర్శంగా నిలుస్తారని అన్నారు. సమాజ నిర్మాణం లో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమైనందున అంకితభావంతో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తిస్తూ గురువు స్థానానికి ఉన్న గౌరవాన్ని మరింతగా ఇనుమడింపజేయాలని హితవు పలికారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలతో పోలిస్తే, ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వర్తిస్తున్న ఉపాధ్యాయులు ఎంతో మె రుగైన బోధనా సామర్థ్యం, నైపుణ్యాలు కలిగి ఉన్నారని అన్నారు. పేద కుటుంబాల పిల్లలకు కూడా నాణ్యమైన విద్యను అందించాలనే బృహత్ సంకల్పంతో విద్యా బోధన అందిస్తున్న ఉపాధ్యాయులకు సమాజంలో తగిన గుర్తింపు లభిస్తుందని గుర్తు చేశారు.

**కుటుంబ సభ్యులకు, విద్య నేర్పిన గురువులకు రుణపడి ఉంటా: ఉపాధ్యాయుడు ఎండి. మోసిన్**

రాష్ట్రస్థాయిలో తనకు మొట్టమొదటిసారి అవార్డు రావడం అదృష్టంగా భావిస్తున్నాను.పిల్లల పెంపకం అనేది కుటుంబ సభ్యులపై ఆధారపడి ఉంటుంది.కుటుంబ సభ్యులు ఎలా ఉంటే పిల్లలు కూడా అలాగే ఉంటారు.కావుననన్ను ప్రోత్సహించిన కుటుంబ సభ్యులకు, విద్య నేర్పిన గురువులకు ఎల్లప్పుడూ ఉంటాను.అవార్డు పొందిన సందర్భంగా విద్యార్థులకు,తోటి ఉపాధ్యాయులకు,స్నేహితులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# బాల మల్లేష్ మృతి కమ్యూనిస్టులకు తీరని లోటు - సీపీఐ జిల్లా కార్యదర్శి జంగయ్య

**శంషాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద బాల మల్లేష్ చిత్రపటానికి ఘనంగా నివాళి అర్పించిన కమ్యూనిస్టు నేతలు**



రాజేంద్రనగర్, డిసెంబర్ 1(నగరనిజం ప్రతినిధి):సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాల మల్లేష్ అకాల మరణం కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటు అని ఆ పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య వ్యాఖ్యానించారు. బాల మల్లేష్ గుండెపోటుతో దుర్మరణం చెందడం పట్ల ఆయన విచారం వ్యక్తం చేశారు.సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్ బాల మల్లేష్ ఆదివారం నాడు ఉన్నట్లుండి గుండెపోటుతో మృత్యువాత పడ్డాడు. ఈ నేపథ్యంలో రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద బాల మల్లేష్ చిత్రపటానికి సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కే.రామస్వామి, ప్రభు లింగం, యాదగిరి, ఏఐటియుసి జిల్లా కార్యదర్శులు దత్తు నాయక్, సత్యనారాయణ, సీపీఐ శంషాబాద్ మండల కార్యదర్శి నర్రాగిరి, మహేశ్వరం మండలం పల్నాటి యాదయ్య, చంద్రశేఖర్ రెడ్డి, గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి శివ ప్రచండ, శంకర్పల్లి సుధీర్, షాబాద్ మండలం కార్యదర్శి జంగయ్య, మొయినాబాద్ మండల కార్యదర్శి శ్రీను, బి కే ఎం ఎస్ జిల్లా అధ్యక్షుడు అంజయ్య, పార్టీ చేవెళ్ల కార్యదర్శి సత్తిరెడ్డి, మోహన్ రెడ్డి, రవి, మహిళా సంఘం నేత మంజుల తదితర పార్టీ నేతలు కార్యకర్తలు మృతుడు బాల మల్లేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన పార్టీ జిల్లా అధ్యక్షుడు పాలమాకుల జంగయ్య...1990 దశకంలో ఏఐవైఎఫ్ విద్యార్థి సంఘం నేతగా బాల మల్లేష్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో క్యాపీటేషన్ ఫీజుకు వ్యతిరేకంగా విద్యార్థుల సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు అని పేర్కొన్నారు. అంతేకాకుండా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, సీపీఐ జిల్లా కార్యదర్శిగా ఆయన అనేక ఉద్యమాలు చేపట్టారని జంగయ్య గుర్తు చేశారు. రాష్ట్ర విభజన అనంతరం సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వారిగా సభ్యునిగా పదవీ బాధ్యతలు నిర్వర్తించిన బాల మల్లేష్ ఇటీవల సీపీఐ జాతీయ సమితి సభ్యులుగా ఎన్నికయ్యారని చెప్పారు. ఎర్రజెండా నీడన పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం బాల మల్లేష్ అలుపెరుగని పోరాటం చేశారని జంగయ్య గుర్తు చేశారు. తన జీవితం మొత్తాన్ని సీపీఐ పార్టీకి అంకితం చేసిన బాల మల్లేష్ ఉన్నట్టుండి గుండెపోటుతో ఆకస్మిక మరణం చెందడం అత్యంత బాధాకరమన్నారు. ఈ మేరకు బాల మల్లేష్ మృతి పట్ల తీవ్ర సంతాపం ప్రకటించిన జంగయ్య తదితర కమ్యూనిస్టు పార్టీ నేతలు... బాల మల్లేష్ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

# కొత్తూరు హనుమాన్ దేవాలయంలో అన్నదానం కార్యక్రమం ప్రారంభం



షాద్నగర్ ప్రతినిధి డిసెంబర్ 1 నగర నిజం కొత్తూరు మున్సిపాలిటీ కేంద్రంలోని అయ్యప్ప సేవా సమితి కమిటీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం డిసెంబర్ ఒకటవ తేదీ నుండి జనవరి 5 తారీఖు వరకు అన్నదాన కార్యక్రమం ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.ఈరోజు అన్నదాన కార్యక్రమం అయ్యప్ప సేవా సమితి కమిటీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మాదారం నరసింహ గౌడ్, అయ్యప్ప సేవ సమితి అధ్యక్షుడు ఎర్రవెల్లి నాగరాజు చారి,కౌన్సిలర్స్ సోమ్లా నాయక్,జే శ్రీనివాస్ గౌడ్,మాజీ ఎంపీటీసీ మాదారం కృష్ణ గౌడ్,అయ్యప్ప స్వాములు దాసరి నరసింహ స్వామి,కిరణ్ గుప్తా స్వామి, కొండారెడ్డి విష్ణుమూర్తి స్వామి, వీరమోని శ్రీను ముదిరాజ్ స్వామి,ఈదులపల్లి నరసింహ గౌడ్ స్వామి,ఎయిర్టెల్ మల్లేష్ స్వామి,ఆంజనేయులు స్వామి,వడ్ల విఠల్ చారి స్వామి,వంశి గౌడ్ స్వామి,ఉమేష్ గౌడ్,చేతన్ గౌడ్,అయ్యప్ప భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ మెమోరియల్ చారిటబుల్ ఫౌండేషన్ చైర్మన్ సార వినయ్ కుమార్ గౌడ్, కరాటే కిక్ బాక్సింగ్ బ్యాగ్ పంపిణీ




షాద్నగర్ ప్రతినిధి డిసెంబర్ 1 నగర నిజం కొత్తూరు మున్సిపాలిటీ లోని తిమ్మాపూర్ గ్రామంలో కరాటే మాస్టర్ శివకృష్ణ గౌడ్, నిర్వహిస్తున్న ఉచిత కరాటే శిబిరాన్ని గుర్తించిన షాద్నగర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే , అమ్మ మెమోరియల్ చారిటబుల్ ఫౌండేషన్ చైర్మన్ సార వినయ్ కుమార్ గౌడ్, కరాటే టీంకి ఉచితంగా కరాటే కిక్ బాక్సింగ్ బ్యాగ్ మరియు హ్యాండ్ గ్లౌజ్ ల సెట్ అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రౌండ్ లేదు కదా మీకు అని అడిగారు గ్రౌండ్ లేకున్నా పరవాలేదు ఎక్కడైనా సరే విద్యార్థిని, విద్యార్థులు విద్యను అభ్యసించాలని తెలిపారు. విద్యార్థులు అందరూ ఎక్కడైనా సరే నేర్చుకుంటాము అని తెలియజేయడంతో విద్యార్థులను చూసి గర్వపడ్డాను అని అన్నారు తిమ్మాపూర్ గ్రామంలోని కరాటే విద్యార్థిని, విద్యార్థులను షాద్నగర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే సార వినయ్ కుమార్ గౌడ్ చూసి అభినందించారు. మీకు ఎలాంటి సహాయం అయినా నేను చేస్తాను అని ముందుకు వచ్చారు. ఆడపిల్లలకు ఆత్మ రక్షణగా కరాటే చాలా ముఖ్యం అని అన్నారు శారీరకంగా మానసికంగా ఎంతో ఉపయోగపడుతుంది అన్నారు మీరు ఇక్కడే కాకుండా జాతీయ అంతర్జాతీయ కరాటే పోటీలలో ముందంజ ఉండాలని ఎన్నో బహుమతులు గెలవాలని మీకు కరాటే నేర్పిస్తున్న శివ కృష్ణ మాస్టర్ కి అలాగే మీ తల్లిదండ్రులకు మీ గ్రామానికి మంచి పేరు తేవాలని ప్రతి ఒకరికి చెప్పారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# ములుగు ఎన్ కౌంటర్‌కు బాధ్యత వహిస్తూ మంత్రి సీతక్క వెంటనే రాజీనామా చెయ్యాలి

**ఈ ఎన్ కౌంటర్ పై సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి తో విచారణ జరిపించాలి**
**సీపీఐ( యం ఎల్) సీపీ పార్టీ జాతీయ కార్యదర్శి మల్లేపల్లి ప్రభాకర్ డిమాండ్**




హైదరాబాద్ డిసెంబర్ 1 (నగరనిజం న్యూస్ ) ములుగు జిల్లాలో భారీ ఎన్ కౌంటర్ బూటకమని సీపీఐ( యం ఎల్) సీపీ పార్టీ జాతీయ కార్యదర్శి మల్లేపల్లి ప్రభాకర్ పేర్కొన్నారు.ఈ ఎన్ కౌంటర్ కు నైతిక బాధ్యత వహిస్తూ మంత్రి సీతక్క వెంటనే రాజీనామా చెయ్యాలి ని మల్లేపల్లి ప్రభాకర్ డిమాండ్ చేసారు.బిడ్డలు చస్తుంటే మంత్రి పదువులే నీకు ముఖ్యమా కెసిఆర్ దోతనానికి మావోయిస్టు లు ఉంటే బాగుండేది అని ఎన్నికల ప్రచారం చేసుకున్న రేవంత్ రెడ్డి,బీజేపీ తో కల్సి తెలంగాణలో నెత్తుటి ఎర్లు పారిస్తున్నవా అంటూ ప్రబాకర్ ఆగ్రహం వ్యక్తం చేసారు. కేసీఆర్ దొరతనానికి దొరల గోడలను కూల్చడానికి అన్నలు ఉంటే బాగుండేది అని ఎన్నికల ప్రచారం నిర్వహించుకున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఈ ప్పుడు తెలంగాణలో మావోయిస్టు ల రక్తం చూస్తున్నారని సీపీఐ( యం ఎల్) సీపీ పార్టీ కేంద్ర కార్యదర్శి మల్లేపల్లి ప్రభాకర్ తీవ్రంగా మండి పడ్డారు కేంద్రం మూందు ఉన్న కాంగ్రెస్ సర్కారే ఆ పా రేషన్ గ్రీన్ హంట్ చట్టం తెచ్చింది బాద కార్పొరేట్ కంపినీలకోసం ఎంతో మంది ఆదివాసీలను చంపిందని అన్నారు.దానికి తోడు ఇప్పటి బీజేపీ ప్రభుత్వం అధికారికంగా అన్ని హక్కులు పోలీసముస్తల కిచ్చి అడివిలో ఉన్న వారిని కంది శికులుగా బంధించి,పోలీసు క్యాంపు లో ఉంచి అన్ని చిత్రహింసలకు గురిచేసి కాల్చి చంపుతున్నారుఇది కేంద్రం బీజేపీ,రాష్ట్రం లోని రేవంత్ రెడ్డి నాయకత్వంలో జరుగుతున్న మారణహోమం దీన్ని మా పార్టీ తీవ్రంగా ఖండిస్తూ దీనిపై సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి తో విచారణ జరిపించాలని డిమాండ్ చేసారు.

# తుమ్మన్ పల్లి సోయల్ ఆధ్వర్యంలో ఆకాష్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు



నగర నిజం రిపోర్టర్ శ్రీను సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండల్ తుమ్మలపల్లి విలేజ్ ఆకాష్ జన్మదిన వేడుకలు పాల్గొన్న టిఆర్ఎస్ యువ నాయకుడు షేక్ సోహెల్ .. ఇలాంటి పుట్టినరోజు మరెన్నో జరుపుకోవాలని తుమ్మనపల్లి గ్రామం కేక్ కటింగ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో హెల్పింగ్ చైర్మన్ జైపాల్ నోవాన్ రాజు చంటప్ప తదిపరులు పాల్గొన్నారు. ఇలాంటి పుట్టినరోజు మరెన్నో జరుపుకోవాలని ఆ దేవుని ఆశిస్తూన్నాను.

# కోక కోల కంపెనీ ప్రారంభోత్సవానికి విచ్చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



ములుగు మండలం , డిసెంబర్ ,1,(నగర నిజం): బంద తిమ్మాపూర్ గ్రామానికి రేపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొకకోల కంపెనీ ప్రారంభోత్సవానికి విచ్చేస్తున్న సందర్భంలో అక్కడ కంపినీ యాజమాన్యం తో మాట్లాడి, హెలీ ప్యాడ్ ఏర్పాటు పరిశీలించి స్వాగత ఏర్పాట్లను పరిశీలిస్తున్న టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు.ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి నాయిని యాదగిరి, అడ్వకేట్ గోపాల్ రావు,గజ్వేల్ మండల అధ్యక్షులు మల్లారెడ్డి, ములుగు మండల అధ్యక్షులు శ్రీనివాస్ గుప్త, తీగుల్ తాజా మాజీ సర్పంచ్ భాను ప్రకాష్ ,కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు విజయ్ కుమార్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్ష అభ్యర్థి అనిల్ రెడ్డి, బూపాల్ రెడ్డి, నల్ల శ్రీను, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# మాదిగల మహాగర్జన విజయవంతం చేయాలని కరపత్రాలు విడుదల

**ఎస్సీలను ఏబిసిడిలుగా వర్గీకరించాలి -ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి దొబ్బలి ఆంజనేయులు**




డిసెంబర్ 1,(నగరనిజం ప్రతినిధి)హైదరాబాదులో జనవరి 9న జరిగే మాదిగల మహాగర్జన సభకు మద్దతుగా మహబూబ్ నగర్ జిల్లాలో జరిగే స్కూటర్ ర్యాలీని విజయవంతం చేయాలని ఆదివారం దేవరకద్ర మండల కేంద్రాలలోని బస్వా పురం గ్రామంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి దొబ్బలి అంజనేయులు ఆధ్వర్యంలో కరపత్రాలను విడుదల చేయడం జరిగింది.మాదిగ దండోరా 30ఏళ్ల ఉద్యమ ఫలితంగా భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు మాదిగల చిరకాల కాంక్ష అయిన వర్గీకరణ న్యాయమేనని పేర్కొంటూ రాష్ట్రాలు ఎస్సీలను ఏబిసిడిలుగా వర్గీకరించవచ్చని తీర్పు చెప్పిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణ చేయకుండా ఇంకా జాప్యం చేయడానికి నిరసిస్తూ జిల్లా వ్యాప్తంగా మాదిగలు మాదిగ ఉపకులాలు అధిక సంఖ్యలో స్కూటర్ ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు చిన్న నర్సింలు,దేవరకద్ర మండల అధ్యక్షులు విలేకరి ఎలస్వామి,ప్రధాన కార్యదర్శి జగపాగా హన్మంత్,మరియు అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కె.రాజు,గడ్డమీది రాజు,దేవరకద్ర మండల నాయకులు,మొగులయ్య,విగ్రన్న,శ్రీను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ ముదిరాజ్ సంఘం వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తెలంగాణ అమరవీరుడు కానిస్టేబుల్ కిష్టయ్య వర్ధంతి వేడుకలు



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , డిసెంబర్ , 1,(నగర నిజం): గజ్వేల్ ముదిరాజ్ సంఘం వారి ఆధ్వర్యంలో తెలంగాణ అమరవీరుడు కానిస్టేబుల్ కిష్టయ్య వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు .అనంతరం కానిస్టేబుల్ కిష్టయ్య విగ్రహ నిర్మాణం కోసం భూమి పూజ చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో మాజీ అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ గజ్వేల్ బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి , ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ వంటేరు యాదవ రెడ్డి , గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్ సి రాజమౌళి గుప్తా, ముదిరాజ్ సంఘం నాయకులు కొట్టాల యాదగిరి, గుంటుక రాజు ,మర్కంటి కనకయ్య,గుంటుక శ్రీను,కొట్టాల శ్రీను,చింత శ్రీను,గుంటుక రవి, గడిల సంజయ్,తలారి వెంకట్, తలారి రాజు,కౌన్సిలర్లు, ముదిరాజ్ సంఘం నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

# సమాచార చట్టం బోర్డు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఏర్పాటు చేయాలి



**చౌటుప్పల్ డిసెంబర్ 1 (నగర నిజం) : సమాచార హక్కు చట్టం-2005 బోర్డు అన్ని ప్రభుత్వ కార్యాలయంలో ఏర్పాటు చేయాలని సమాచార హక్కు రక్షణ చట్టం - 2005 యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు దబ్బటి శేఖర్ పత్రిక ముఖంగా అధికారులకు విజ్ఞప్తి చేశారు. గ్రామం, మండలం ,డివిజన్, జిల్లా అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో చేయాలని సమాచార హక్కు చట్టం -2005 బోర్డు ఏర్పాటు చేయని కార్యాలయలలో అధికారులు స్పందించి శాఖపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.**

# పేకాట స్థావరంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ మరియు గజ్వేల్ పోలీసుల దాడి



గజ్వేల్ మండలం, డిసెంబర్ , 1,(నగర నిజం): రిమ్మనగూడ గ్రామంలోని నల్ల రాము ఇంటిలో కొంతమంది వ్యక్తులు కలసి పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, గజ్వేల్ పోలీసులు వెళ్లి రైడ్ చేయగా 5 గురుని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 28,700/- వేల రూపాయలు, 05 మొబైల్ ఫోన్లు, స్వాధీనం చేసుకున్నారు. గజ్వేల్ పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు. పేకాట ఆడిన వారి వివరాలు అందరి నివాసం రిమ్మనగూడ, మండలం గజ్వేల్ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు, గజ్వేల్ పోలీసులు మాట్లాడుతూ గ్రామాలలో, పట్టణాలలో ఫామ్ హౌస్ లలో, ఇళ్ళల్లో పేకాట, బహిరంగ ప్రదేశంలో జూదం మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే లేదా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల లకు సమాచారం అందించాలని సూచించారు

# నేడు ట్రస్మా ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయుల కాన్ఫరెన్స్



కూకట్పల్లి డిసెంబర్ 01,(నగర నిజం ప్రతినిధి నగేష్) :తెలంగాణ గుర్తింపు పొందిన ప్రవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం (ట్రస్మా ) మేడ్చల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం హెడ్మాస్టర్ల కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షులు కే రామేశ్వర్ రెడ్డి ఓ ప్రకటనలు తెలిపారు. ఎనర్జీ టు సినర్జీ న్యూ డైరెక్షన్స్ 2025 అనే అంశంపై పాఠశాల యాజమాన్యం, హెడ్మాస్టర్లకు ప్రత్యేక శిక్షణ నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యు డైస్ ప్లస్ తోపాటు ఇతరత్రా ఆన్లైన్, అపార్, ఎన్ ఈ పి సమస్యలపై సంబంధిత అధికారులతో అనుమానాల నివృత్తి చేసుకునే అవకాశం లభిస్తుందన్నారు. సూరారం లోని విఐపి ఫంక్షన్ హాల్ లో ఉదయం 10 గంటలకు ఈ కార్యక్రమాన్ని మేడ్చల్ జిల్లా డిఈఓ విజయ కుమారి ప్రారంభిస్తారని తెలిపారు. స్టేట్ ప్లానింగ్ కో ఆర్డినేటర్ మురళి కృష్ణ, మేడ్చల్ జిల్లా అకాడమిక్ మనిటరింగ్ అధికారి రవీందర్ రాజు, ఏఎచ్ పి ఎస్ రీజినల్ డైరెక్టర్ కౌశిక్ రెడ్డి, విస్బిల్టీ ఆఫ్ లెర్నింగ్ మెంటార్ అండ్ ట్రైనర్ రఘురామ్, ప్రముఖ సైకోలాజిస్ట్ సుదీర్ సంద్ర లు వివిధ అంశాలపై శిక్షణ అందజేస్తారన్నారు. కార్యక్రమానికి ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు ఎస్ ఎన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ లు హాజరువుతారనికి తెలిపారు. కార్యక్రమంలో కరెస్పాండెంట్ లు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా కానిస్టేబుల్ కిష్టయ్య 15వ వర్ధంతి



వనపర్తి డిసెంబర్ 1,(నగర నిజం) వనపర్తి పట్టణ కేంద్రంలో రాజీవ్ చౌక్ లో పోలీస్ పుట్టకొక్కుల కిష్టయ్య ముదిరాజ్ కి ప్రత్యేకంగా నివాలు అర్పించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ పగిడాల శ్రీనివాస్. ఈ కార్యక్రమంలో బి లక్ష్మయ్య ముదిరాజ్, మాజీ మున్సిపల్ చైర్మన్, వాకిటి శ్రీదర్ ముదిరాజ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, నందిమల యాదయ్య ముదిరాజ్, డి ఎస్ సి ఎస్ , పుట్ట బాలరాజు, జనపేట శ్రీనివాస్ ముదిరాజ్, నందిమల అశోక్ ముదిరాజ్, నందిమల రమేష్ ముదిరాజ్, ఎర్ర మన్యం, తదితరులు పాల్గొన్నారు.

# చలో కలెక్టర్ పాదయాత్రను జయప్రదం చేయండి: ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కుమార్




కొల్లాపూర్ డిసెంబర్ 1 (నగర నిజం) ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) చలో కాలెక్టరేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కుమార్ మాట్లాడుతూ...భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ రేమద్దుల గ్రామ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రేమద్దుల గ్రామంలో 6 నుండి 10వ తరగతి విద్యార్థుల సంబంధించిన పాఠశాలలో 160 మంది విద్యార్థులు తెలుగు మీడియం, ఇంగ్లీష్ మీడియం లకు సంబంధించి విద్యార్థులను ఒకటే క్లాస్ రూమ్లలో విద్యాబోధన జరగడం వల్ల విద్యార్థులకు పాఠాలు అర్థం కావడం లేదు బిల్డింగును ఏర్పాటు చేయాలని అప్పటి ఎమ్మెల్యేని కోరగా మన ఊరి మనబడి ప్రణాళికలో బిల్డింగును సాంక్షన్ చేయడం జరిగింది. ఆ బిల్డింగు క్వాలిటీ తక్కువగా నాసిరికంగా ఉందని భవిష్యత్తుకు ఉపయోగపడాలని. పనులను నిలిపివేసి నాణ్యతతో నిర్మించాలని డిమాండ్ చేస్తూ అప్పటి ఎమ్మెల్యే కి. గత సంవత్సరం డిసెంబర్ లో కలెక్టర్ కి వివిధ దశల్లో ఎస్ఎఫ్ఐ వినతి పత్రాలు అందజేయడం జరిగింది. సంవత్సరం గడుస్తా ఉన్న పాఠశాల బిల్డింగును ప్రారంభించకపోవడం. నూతన బిల్డింగును. కాంపౌండ్ వాల్ ను నిర్మించాలని డిమాండ్ చేస్తూ రేపు జరిగే కలెక్టర్ పాదయాత్ర కార్యక్రమాన్ని విద్యార్థులు యువకులు, మేధావులు రాజకీయ నేతలు ప్రజలు అందరు కూడా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో వెంకటేష్ అజయ్, శివ, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించాలి:ఎస్ఎఫ్ఐ కొల్లాపూర్ డివిజన్ అధ్యక్షుడు తరుణ్




కొల్లాపూర్ డిసెంబర్ 1 (నగర నిజం ప్రతినిధిబ్ ఎర్రం నాగేంద్రం) రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ కొల్లాపూర్ డివిజన్ అధ్యక్షుడు సులిగిరి తరుణ్ అన్నారు. పెంట్లవెల్లి పాఠశాలను సందర్శించి ఆహారం వివరాలు విద్యార్థులను ఆడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో గురుకుల సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు నాసిరకం భోజనం అందించడం ఎంత వరకు మంచిది అనీ ఆయన మండి పడ్డారు. ఫుడ్ పాయిజన్ లకు దారి తీయడానికి గల కారణాలు ఎన్నో ఉన్నాయని ప్రభుత్వ పని తీరును ఆయన విమర్శించారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ మంత్రిని నియమించాలి. విద్యార్థుల సమస్యలు పరిష్కారం చేయాలని డైమండ్ చేశారు. హాస్టళ్లలో పాఠశాలలో ఫుడ్ కమిటీలు, వేసి ఫుడ్ పాయిజన్ లకు దారి తీయడం వంటివి జరగకుండా చూడాలని ఆయన తెలిపారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# వైభవంగా జరిగిన 'నవయుగ వైతాళికుడు గురజాడ' జాతీయ సదస్సు





మహిళ విశ్వవిద్యాలయం డిసెంబర్ 1 (నగర నిజం): వీరనారి చాకలి ఐలమ్మ మహిళ యూనివెర్సిటీలో ఆదివారం జాతిని చైతన్యం చేసిన, సంఘ సంస్కర్త, నవ యుగ వైతాళికుడు మహాకవి గురజాడ అప్పారావు 109వ వర్ధంతి సందర్భంగా గురజాడ ఫౌండేషన్, వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం సంయుక్తంగా – "మహాకవి గురజాడ ఆలోచనలు ఆకాంక్షలు నేటి ప్రాసంగికత "అనే పేరుతో విశ్వవిద్యాలయం పీజీ సెమినార్ హాల్లో జాతీయ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు గురజాడ ఫౌండేషన్ అధ్యక్షులు ఆచార్య కొవ్వలి గోపాలకృష్ణ అధ్యక్షత వహించి సదస్సు లక్ష్యాలను వివరించారు. ఆయన మాట్లాడుతూ గురజాడ కాలాలకు, ప్రాంతాలకు అతీతమైన మహాకవి అని, గురజాడ బాట మనకు వెలుగు బాట అని మహాకవి చూపిన బాటలో మనమంతా నడవాలని ఆకాంక్షించారు. సంఘసంస్కరణ దృక్పథంతో ఆనాటి సమాజంలో వేళ్ళూనుకున్న దురాచారాల నిర్మూలన కోసం గురజాడ పాటుపడ్డారని ఆయన స్ఫూర్తితో మనం కూడా ఆ దిశగా ముందడుగు వేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విశిష్ట సదస్సుకు మహిళా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సూర్యా ధనంజయ్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. సదస్సు సంచాలకులుగా కార్యక్రమ ఆవశ్యకతను వివరిస్తూ నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు.ఆమె ప్రసంగిస్తూ గురజాడ తరతరాలకు వెలుగు బాట అని, వెలుగు జాడ అని పేర్కొంటూ సమసమాజ నిర్మాణానికి గురజాడ చేసిన సాహితీ సేవను గుర్తు చేశారు. గురజాడ జీవితం ,సాహిత్యం అందరికీ అనుసరణీయమని కొనియాడారు. తరతరాలకు స్ఫూర్తిని పంచే ఇటువంటి సదస్సులు మరెన్నో జరగాలని ఆకాక్షించారు. ఈ సదస్సుకు హాజరైన ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ పాఠ్యప్రణాళిక సంఘం అధ్యక్షులు డా. ఏలె విజయలక్ష్మి మాట్లాడుతూ... గురజాడ వారి 'కాసులు' నిజమైన ప్రేమ భావనకు నిదర్శనమని, నిజమైన ప్రేమ అనే సంపద, ధనం హృదయంలో పుడుతుందని ఉదాహరణ పూర్వకంగా వివరించారు. దేశ సమైక్యత కోసం మనమంతా నడుం బిగించాల్సి ఉందని ఉద్బోధించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన చేగిరెడ్డి రాధారాణి ప్రసంగిస్తూ గురజాడ కావ్యాల నుండి నాటకాల నుండి గేయ ప్రక్రియల నుండి ధైర్యం, సాహసం, సమయస్ఫూర్తి, చాకచక్యం, నేర్పరితనం వంటి లక్షణాలను అందిపుచ్చుకోవాలన్నారు. ఆడవాళ్ళు అబలలు అన్న మాటలను అబద్ధం చేస్తూ సబలలు అని నిరూపించుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. సదస్సులో కీలకోపన్యాసం చేసిన డాక్టర్ వాడ్రేవు వీరలక్ష్మి దేవి ప్రసంగిస్తూ గురజాడ వారి పూర్ణమ్మ ,కన్యక ఇద్దరు అసమానతలను పెంచిపోసించిన పితృ స్వామిక వ్యవస్థకు చెంపపెట్టులన్నారు. దేశభక్తి గేయం ద్వారా గురజాడ ఆధునిక భారతదేశానికి ఆనాడే 'మేకిన్ ఇండియా' అనే కార్యక్రమానికి స్ఫూర్తిని ఇచ్చాడని అభిప్రాయపడ్డారు. శతాబ్దాలు గడిచినా గురజాడ ఆలోచన సరళి, ఆచరణలో నేటికీ పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని, గురజాడ అప్పారావు స్ఫూర్తిని అందుకోవడంలో తెలుగువారు ఇంకా వెనుకబడే ఉన్నారని సభను సమన్వయం చేసిన డాక్టర్ బోలుగద్దె అనిల్ కుమార్ అన్నారు. గురజాడ జీవితం సాహిత్యం అన్న అంశం మీద నిర్వహించిన వక్తృత్వ పోటీలలో విజయం సాధించిన డిగ్రీ, పీజీ విద్యార్థినులకు వేరువేరుగా ప్రశంసా పత్రాలను, నగదు పురస్కారాలను కార్యక్రమ నిర్వాహకులు అందజేశారు.మధ్యాహ్న పూట జరిగిన సెషన్ లో గురజాడ సాహిత్యం మీద తొమ్మిది మంది పత్ర సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం ప్రత్యేక అధికారిణి కె.సరస్వతమ్మ, డా. లోక పావని, పి ఆర్ ఓ డా.కృష్ణ, విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ లు, అధ్యాపకులతో పాటు అధిక సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు.

# పార్ట్ టైం అధ్యాపకులను ఆర్థికంగా ఆదుకోండి: టిజిఆప్ట



ఉస్మానియా యూనివర్సిటీ డిసెంబర్ 1 (నగరనిజం) తెలంగాణ ఆల్ యూనివర్సిటీ పార్ట్ టైం లెక్చరర్ల అసోసియేషన్ (టిజిఆప్ట) కార్యవర్గం ఉస్మానియా యూనివర్సిటీలో ఇటీవలే నూతన ఓఎస్ డి గా నియమితులైన ప్రొఫెసర్ జితేందర్ కుమార్ నాయక్ ను టిజిఆప్ట కార్యవర్గం కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. తదనంతరం ప్రభుత్వ పెద్దలతో టిజిఆప్ట కొనసాగిస్తున్న ప్రయత్నాలు క్లుప్తంగా వివరించడం జరిగింది. రాష్ట్రంలో పనిచేస్తున్న 800 పార్ట్ టైం లెక్చరర్ లకు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో అమలు, ఎంపిఎస్ లేదా ఎంటిఎస్ అమలు తదితర ఆర్థిక సహకార మార్గాలు వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరామని తెలిపారు. ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లభించింది ఉన్న మీరు సహకరించాలని కోరడం జరిగింది.ఈ సందర్భంగా ఓఎస్డి ప్రొఫెసర్ జితేందర్ నాయక్ మాట్లాడుతూ... యూనివర్సిటీ నుండి మీకు సహకారం ఉంటుందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీజీఆప్ట గౌరవ అధ్యక్షులు డా. కిరణ్ గౌడ్, రాష్ట్ర ప్రధానకార్యదర్శి డాక్టర్ ఎర్రం నాగేంద్రం, ఉపాధ్యక్షులు డా.మరపాల కుమారస్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ డా. శ్రీలక్ష్మిరెడ్డి, డా. అల్లం ఏడు కొండలు, డా. మహేష్ మోర్తాడ్, డా. రాగళ్ల గంగాధర్, డా. ఎస్ వెంకట్ , డా. కంచి రాజేష్, డా. మంచాల లింగ స్వామి, డా.శేఖర్, డా. ఎం. రాము, డా.ఎస్ శంకర్, డా.భిక్షపతి, డా శ్రీనివాస్, డా. యుగంధర్, డా. సుభాష్, డా ఎర్రోళ్ల లక్ష్మణ్, డా. పల్లవి, డా. మహతి, డా. శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ట్రెజరీ అధికారి బుర్రి విజయ్ కుమార్ ఉద్యోగ విరమణ మహోత్సవం



ఖమ్మం /నగర నిజం ప్రతినిది/ 40 ఏళ్ల ఉద్యోగ ప్రస్థానంలో కేంద్ర ప్రభుత్వము రాష్ట్ర ప్రభుత్వం లలో సర్వీస్ చేసి ట్రెజరీ డిపార్ట్మెంట్ నందు 28 సంవత్సరాలుగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి అంచలంచెలుగా పదోన్నతులు పొంది 30 న ఉద్యోగ విరమణ చేసిన బుర్రి విజయ్ కుమార్ ఏటిఓ డిటిఓ ఖమ్మం కి సన్మాన కార్యక్రమం ఈరోజున టీటీడిసి భవనం ఖమ్మం నందు నిర్వహించారు.ఈ సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీజీవో రాష్ట్ర అధ్యక్షులు మరియు టీజీఈజేఏసీ ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాసరావు మరియు టీజీవో జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులు మోదుగు వేలాద్రి టీజీవో జిల్లా కార్యదర్శి మరియు ఖమ్మం డిప్యూటీ డైరెక్టర్ ఎస్వీఎస్ నరసింహ మహబూబాద్ డిటిఓ వెంటపల్లి సత్యనారాయణ పిఆర్టియు జిల్లా అధ్యక్షులు యలమద్ధి వెంకటేశ్వర రావు ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి విజయకుమార్ క్లాస్ ఫోర్త్ సంఘం జిల్లా అధ్యక్షులు బిక్కు నాయక్ పెన్షనర్స్ సంఘ నాయకులు జనార్దన్ రావు ప్రిన్సిపాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వాసిరెడ్డి శ్రీనివాస్ టీఎన్జీవో జిల్లా నాయకులు గుంటపల్లి శ్రీనివాసరావు తాళ్లూరి శ్రీకాంత్ టీజీవో మాజీ అధ్యక్షులు షేక్ ఖాజా మియా టీజీవో జిల్లా ట్రెజరర్ శేష్ ప్రసాద్ టీజీవో హౌస్ బిల్డింగ్ సొసైటీ జిల్లా కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్ బట్టు వెంకన్న సుధారాణి శారద మంజుల నాగేంద్ర కుమారి సంధ్యారాణి పద్మావతి పద్మ జ్యోతి వెంకటరమణ నూర్జహాన్ బేగం మాధవి కామ సంధ్యారాణి టీజీవో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ బానోత్ దస్రు శ్రీనివాసరావు ట్రెజరీ గెజిటెడ్ జిల్లా కార్యదర్శి మోదుగు వెంకటేశ్వరరావు ట్రెజరర్ సాగర్. వైరా డివిజనల్ ఏటీవో ప్రసన్నకుమార్ ఎల్లయ్య జ్యోతి స్వామి నరేష్ మధిర ఎస్ టి ఓ వెంకటేశ్వర్లు నేలకొండపల్లి ఎస్ టి ఓ హఫీజ్ చలపతి రావు రాంబాబు మరిపెడ ఏటీవో కృష్ణకుమారి వినయ్ మహబూబాద్ ఏటీవో శ్రీనివాస్ వెంకటాపురం ఎస్టిఓ ప్రసాద్ డీటీవో మంచిర్యాల ఎస్టిఓ రాజా సాహెబ్ వసతి గృహ సంక్షేమ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావుజిల్లా ఖజానా కార్యాలయం సిబ్బంది రవీంద్రబాబు నగేష్ అక్బర్ బాషా కృష్ణ ఇందిరా ట్రెజరీ డిపార్ట్మెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ ఎం వెంకటేశ్వర్లు మోహినుద్దీన్ కోలా వెంకటేశ్వర్లు ఏ సత్యనారాయణ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్ టి ఓ అశోక్ రెడ్డి వెంకటేశ్వరరావు విజయకుమార్ సార్ కుటుంబ సభ్యులు అదేవిధంగా మిత్రులు శ్రేయోభిలాషులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని ఘనంగా సార్ ని సన్మానించారు.

# ఖమ్మంలో తెలంగాణ జనసమితి పార్టీలో చేరికలు

**-తెలంగాణ యూత్ డే పోస్టర్ ఆవిష్కరణ**





ఖమ్మం/ నగర నిజం ప్రతినిది/ ఖమ్మం నగరంలోని 25 కుటుంబాలు తెలంగాణ జన సమితి నగర నాయకులు షేక్ అజీమ్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు.ఈ కార్యక్రమాని కి టీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్రావు హాజరై వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా అజీమ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుడు ప్రొఫెసర్ కోదండరాం తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేందుకే టీజేఎస్ పార్టీని స్థాపించారని రాబోయే ఎన్నికల వరకు పార్టీ చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ కన్వీనర్ బట్టు రాజేందర్ ఆధ్వర్యంలో తెలంగాణ యూత్ డే పోస్టర్ ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టి జి ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో ఘనంగా రజక వనమహోత్సవం

**-వేలాదిగా తరలి వచ్చిన రజకులు**

**-ఐకమత్యంతో ముందుకు సాగుదాం**

**-మాజీ ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య , జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారిని గుడికందుల జ్యోతి, తుపాకుల ఎలగొండ స్వామి ,పంతంగి వెంకటేశ్వర్లు**





ఖమ్మం/నగర నిజం ప్రతినిది/ ఖమ్మం లోని గొల్లగూడెం చెరుకూరి తోటలో ఆదివారం రజక సంఘం ఆధ్వర్యంలో రజకవన సమారాధన కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. తొలుత రజకుల ఆరాధ్యదైవం మాడెలయ్య స్వామీకి పూజలు చేశారు. అనంతరం పోరాటాయోధురాలు చాకలి ఐలమ్మ, సత్తెనపల్లి రామకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం నిర్వహించారు. ఈ వనసమారాధన కార్యక్రమంలో 10 వేలమంది రజకులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య మాట్లాడుతూ రజకులు సామాజికాంగా ఆర్థికంగా రాజకీయంగా వెనుకబడి ఉన్నారని ఆయన అన్నారు. రజకుల కోసం ఖమ్మంలో భవనం ఏర్పాటు చేసుకోవాలని దాని సంబంధించి తాను సహకరిస్తానని తెలిపారు. మంత్రులు, ప్రజాప్రతినిధులు నిధులతో భవనాన్ని ఏర్పాటు చేసుకోవాలని తాను అన్ని విధాల సహకరిస్తానని హామీ ఇచ్చారు.జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారులు జ్యోతి మాట్లాడుతూ రజకులు అంటేనే వెనకబడిన జాతీ అని అన్నారు. సమాజంలో ఎస్సీ ఎస్టీలకు ఏదైతే ప్రాధాన్యతుందో అదే ప్రాథమిక తమకి కూడా ఉందని ఎస్సీ ఎస్టీలకు అట్రాసిటీ ఉందని మనకు సంబంధించి ఎటువంటి చట్టాలు లేవని అన్నారు చాకలమ్మ రాలేదా అని అన్న కూడా మనం తలదించుకొని వెళు న్నామని అలాంటి పేర్లతో ఎందుకు పిలుస్తున్నారని అనలేకపోతున్నామని పెద్దలందరూ గమనించి ఇటీవల ఖమ్మం వచ్చిన బీసీ కమిషన్కు వినతిపత్రం కూడా ఇవ్వడం జరిగిందని అన్నారు ఐక్యంగా ఉండాలని సమాజంలో రజకులను వివక్షకు గాని వెలివేతగాని గురి చేస్తే అందరం సంఘటనంగా ఎదుర్కోవాలని అన్నారు. చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని కునికి పుచ్చుకొని ఎప్పటికీ కూడా పోరాట స్ఫూర్తి రావడంలేదని ఆమె ముసలితనంలో కూడా పోరాటస్ఫూర్తిని కనబరిచిందని మనం అందరం కూడా ఆమెను స్ఫూర్తిగా తీసుకొని మన జాతి కోసంపోరాడాలని అన్నారు. మనలో ఐక్యత లేదని కనిపిస్తుంది దయచేసి అందరం ఐక్యంగా ఉండాలని కోరారు మన వెనుకబాడుతనానికి ప్రధానమైన కారణం చదవని అందరం చదువుకోవాలని అన్నారు. చదువుకుంటేనే ఆర్థికంగా కూడా నిలవగలమని అన్నారు. రాజకీయంగా కూడా తాము వెనకబడి ఉన్నామని కుటుంబం నుంచి ప్రతి ఒక్కరు కూడా చదువుకునే విధంగా ప్రోత్సహించాలని ప్రభుత్వం అందించే పథకాలను సంయోగం చేసుకొని ఐక్యంగా ముందుకెళ్లాలన్నారు. ప్రభుత్వం బీసీలకు గురుకుల ఏర్పాటు చేసిందని గురుకులాల్లో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు ఇప్పటికైనా అందరూ ఐక్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. రజక సంఘం నాయకులు ముదిగొండ సోసైటీ చైర్మన్ తుపాకుల ఎలగొండ స్వామి మాట్లాడుతూ రజకులు ఐకమత్యం తో ముందుకు సాగాలని ఆయన అన్నారు. రజక సంఘం నాయకులు జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పంతంగి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లాలోని రజకుటం మాతో నా కృత కుటుంబాలు వ్యాపార కుటుంబాలు ఉద్యోగ కుటుంబాలు అన్ని కూడా ఒక వేదికపై జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు మనం ఇంకా రాజకీయంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఇంత భారీ ఎత్తున ఈ కార్యక్రమం నిర్వహించినందుకు నిర్వహణ కమిటీని అభినందించారు. రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ రాయల నాగేశ్వరావు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో రజకుల కార్తీక వన సమారాధన గౌరవ సలహాదారులు తంగెళ్ళపల్లి శ్రీనివాస్ కమిటీ జిల్లా అధ్యక్షులు కణతాల నరసింహారావు జిల్లా ప్రధాన కార్యదర్శి కంద్రాతి వెంకటేశ్వర్లు కమిటీ సభ్యులు పంతంగి రవికుమార్ వట్టి కోట దర్గయ్య మణిగ కోటేశ్వరరావు చట్టు మంగ రేగముడి రామకృష్ణ కొత్తపల్లి పుష్ప కొలిపాక వెంకట్ గుడి కందుల వెంకన్న పగిళ్ల బుచ్చిబాబు కొండపల్లి రాంబాబు తుపాకుల మధు సుంకేసుల వెంకటేశ్వర్లు నేరెళ్ల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించుకుందాం



ఖమ్మం/నగర నిజం ప్రతినిది/ భారత తెలంగాణ దివ్యాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగినది సమావేశంలో డిసెంబర్ 3 ప్రపంచ వికలాంగుల దినోత్సవం దివ్యాంగుల ఆత్మగౌరవ భవనం దగ్గర జరుపుకోవాలని అలాగే ఆటలు పాటల పోటీలు నిర్వహించాలని ప్రైజు లు ఇచ్చిన తర్వాత సంఘం కొరకు సాటి దివ్యాంగుల కొరకు పాటుపడుతున్నటువంటి గ్రామ దివ్యాంగులకు సన్మాన కార్యక్రమం.అనంతరం దివ్యాంగుల అభివృద్ధి కొరకు ఏమీ చెయ్యాలి వారి సమస్యలపై తీర్మానాలు వంటివి ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగులకు సంకల కర్రలు చేతి కర్రలు మూడు చక్రాల బండ్లు మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీత రాములు చేతుల మీదుగా పంపిణీ చేయనున్నామని తెలిపారు.సభ్యులందరూ హాజరుకావాలని నేలకొండపల్లి పట్టణంలో గల పాత ఉషోదయ బజారులో ఉన్నటువంటి దివ్యాంగుల ఆత్మగౌరవ భవనం దగ్గరకు ఉదయం 9 గంటలకల్లా రాగలరని వారికి అన్ని వసతులు ఏర్పాటు చేయటం మధ్యాహ్నం భోజన సదుపాయం ఏర్పాటు చేయడం జరిగింది ప్రతి గ్రామంలో ఉన్న గ్రామ సంఘ నాయకులు ఇట్టి విషయాన్ని గమనించి సభ్యులందరూ హాజరయ్యేలా చూడగలరని విన్నపం ఇట్లు బి టి డి జే సి చైర్మన్ పి.వి చలమయ్య ఇట్టి సమావేశంలో గౌరవ సలహాదారులు గడిపూడి భాస్కర రావు బాబు బి వెంకట్ నాగలక్ష్మి రమాదేవి పి వెంకటేశ్వర్లు ప్రకాష్ నాగేశ్వరరావు లక్ష్మయ్య నర్రా కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామికి ఆలయ స్థలానికి పంగనామాలు

**పిఎసిఎస్ డైరెక్టర్ జీడిపల్లి భూపాలే దీనికి కారణం అని: గ్రామస్తుల ఆరోపణ**





మేడ్చల్ డిసెంబర్ 01 (నగరం నిజం)మేడ్చల్ మండలం శ్రీరంగవరం గ్రామంలో రెండు వర్గాల మధ్య జరిగిన ఘర్షణ ఉద్రిక్తతకు దారితీసింది, గౌరవప్రదమైన పిఎసిఎస్ డైరెక్టర్ గా ఉండి అంతేకాకుండా దేవాదాయ భూములను గుడులను కాపాడే బిజెపి పార్టీలో ఉండి వెంకటేశ్వర స్వామి కి సంబంధించిన సర్వే నంబర్ 218లో సుమారుగా 500 గజాల భూమిని గ్రామస్తులందరూ కలిసి చందాలు వేసుకొని వెంకటేశ్వర స్వామి గుడి నిర్మాణం కోసం కేటాయించడం జరిగింది, ఇట్టి భూమిని అదే గ్రామానికి చెందినటువంటి జీడిపల్లి బిక్షపతి రాజ్యాంగం లోని లొసుగులను వెతుక్కుని తన కుమారుడు అయినటువంటి జీడిపల్లి భూపాల్ పేరుపైన నకిలీ డాక్యుమెంటు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో గిఫ్ట్ డీడ్ చేయడం జరిగింది, ఈ విషయం ఆ నోట ఈ నోట బయటకు పొక్కడంతో దేవాదాయ స్థలాన్ని ఎలా కబ్జా చేస్తారని సిపిఐ మండల కార్యదర్శి ఆంజనేయులు ఆధ్వర్యంలో మరియు గ్రామస్తులు సంఘటన స్థలాన్ని చేరుకొని అట్టి భూమిని జెసిపి తో చదను చేసే సమయంలో జీడిపల్లి భూపాలతో పాటు తన కుమారులు జీడిపల్లి జ్ఞానేశ్వర్, జీడిపల్లి శ్రావణ్, తోపాటు శీలం సాయి, గ్రామస్తులపై దాడికి పాల్పడ్డారు, ఈ విధంగా కబ్జాకు పాల్పడిన వ్యక్తుల పైన కఠిన చర్యలు తీసుకొని వెంకటేశ్వర స్వామి కి చెందినటువంటి భూమిని దేవాలయానికి కేటాయించాలని గ్రామ ప్రజలు కోరడం జరిగింది.

# ఎల్ఓసి చెక్కు పంపిణీ చేసిన జెడ్పి మాజీ చైర్ పర్సన్ సరితమ్మ



గద్వాల జిల్లా డిసెంబర్ 1 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) గద్వాల జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ సరితమ్మ క్యాంప్ కార్యాలయంలో ఆదివారం మల్దకల్ మండలం ఎల్కూర్ గ్రామానికి చెందిన మున్నెన్న ఆరోగ్య నిత్య వైద్య సేవలకై సిఎం సహాయ నిధి ఎల్ ఓ సి 60000 రూపాయల చెక్కును జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జ్ సరితమ్మ మున్సిపల్ చైర్మన్ బిఎస్.కేశవ్ తో కలిసి చెక్కను బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్వాల రాజశేఖరరెడ్డి, పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఇసాక్, పెదొడ్డి రామకృష్ణ, ఎల్కూర్ తిమ్మప్ప, డిటిడిసి నర్సింహులు, ఆనంద్ గౌడ్, కుర్వ శ్రీనివాసులు, చింతలకుంట గోవర్ధన్,గోపాల్ వర్మ,జంగం శేఖరయ్య తదితరులు ఉన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఆధ్వర్యంలో భగవద్గీత శ్లోక కంఠస్త పోటీలు



నారాయణపేట ,డిసెంబర్ 1, ( నగరనిజం ):నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో ఆదివారం శ్రీవాణి హై స్కూల్ ఆవరణలో తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఆధ్వర్యంలో భగవద్గీత శ్లోక కంఠస్త పోటీలు నిర్వహించడం జరిగింది. ఇట్టి పోటీలలో శ్రీవాణి హై స్కూల్ కు చెందిన కృష్ణవేణి జిల్లా స్థాయిలో మెదటి బహుమతి, నిహారిక మూడవ బహుమతి జూనియర్ విభాగం లో వెంకటేష్ జిల్లా ద్వితీయ బహుమతి అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం పాలమూరు ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ ఉత్తరపల్లి రామాచార్యులు, న్యాయనిర్ణయనేతలు పి.తారకం, ఏ.శ్రీశైలం, భూమానంధాస్వామి, ఎం.రజని, ఉమాదేవి, చెన్నయ్య, బాలస్వామి, శ్రీవాణి హై స్కూల్ కరెస్పాండంట్ పూర్ణిమ వెంకటేశ్వర శర్మ, ప్రిన్సిపాల్ వినీతమ్మ, ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బహుమతులు






మునిపల్లి,డిసెంబర్ 01 (నగర నిజం) వ్యాసరచన పోటీలలో విజయం సాధించిన విద్యార్థులకు మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా ఆదివారం నాడు విద్యాధికారి భీమ్ సింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన "పునరుద్ధరించే ఇంధన వనరుల వినియోగం" అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు, ఈ పోటీల్లో 78 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొనగా, ఇందులో విజేతలుగా ప్రథమ స్థానంలో హారిక, (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల) ద్వితీయ స్థానంలో సాహితీ, (మోడల్ స్కూల్) తృతీయ స్థానంలో బసవేశ్వరి, (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల) విద్యార్థులు బహుమతులు సాధించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమణ, గంధం మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కు అందించిన ఎమ్మెల్యే విజయుడు



అలంపూర్ డిసెంబర్ 1(నగర నిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని రాజోలి మండల కేంద్రానికి చెందిన జయలక్ష్మి కి సిఎంఆర్ఎఫ్ ద్వారా రూ.10,500 రూపాయల చెక్కులను కుటుంబ సభ్యులకు ఆదివారం అందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు రంగారెడ్డి, జయన్న, తదితరులు ఉన్నారు.

# సోమశేఖర్ గౌడ్‌కు ఘన సన్మానం



నారాయణపేట,డిసెంబర్1,( నగర నిజం):బీజేపీ నారాయణపేట జిల్లా ఉపాధ్యక్షులు సోమ్శేఖర్ గౌడ్ జన్మదిన సందర్భంగా శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపినబీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ.బి.కొండయ్య అనంతరం ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీజేపీ మండల నాయకులు సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యం పట్ల శ్రద్ధ కనబరచాలి

**జిల్లా పరిషత్తు మాజీ చైర్మన్ పట్నం సునీత మహేందర్ రెడ్డి**



కూకట్పల్లి డిసెంబర్ 01,(నగర నిజం ప్రతినిధి నగేష్) :ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరు శ్రద్ధ కనబరచాలని రంగారెడ్డి జిల్లా పరిషత్తు మాజీ చైర్మన్ కాంగ్రెస్ నాయకురాలు పట్నం సునీత మహేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలోని టెంపుల్ బస్ స్టాప్ లో తెలంగాణ గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పట్నం సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుత తరుణంలో ఎవరికి వారు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాల్సిన అవసరం ఉందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు రోగాల నిర్ధారణకు పరీక్షలు చేయించుకోవాలని తద్వారా రోగాల నివారణకు చర్యలు గైకొన వచ్చున్నారు. ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి ప్రజలకు సేవలు అందించిన తెలంగాణ గౌడ సంఘం ప్రతినిధులు రాజేష్ గౌడ్ ను అభినందించారు. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ ఆఫ్ దోమలగూడ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరానికి సహకారం అందించారు. ఉచిత వైద్య శిబిరంలో డాక్టర్ మణిశంకర్ (క్రిటికల్ కేర్ కన్సల్టెంట్), డాక్టర్ సౌరబ్ చిల్లూరు (జనరల్ ఫిజీషియన్), డాక్టర్ రాజారెడ్డి (ఇంటర్నల్ మెడిసిన్), డాక్టర్ జాహ్నవి(డైటీషన్), డాక్టర్ శ్రీనివాస్ (మాస్టర్ ఇన్ ఫిజియోథెరపీ–స్పోర్ట్స్ మెడిసిన్), డాక్టర్ అభిజీయాల్(కడియా లిస్ట్) బి, పీ, ఈసీజీ, షుగర్, కంటి, ఒబేసిటీ, గైనకాలజీ, జనరల్ ఫిజీషియన్, ఆర్తో, డైటీషియన్, న్యూరో, స్కిలిటన్, మజిల్, అసెస్మెంట్ తదితర పరీక్షలను ఉచితంగా చేశారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు సంజీవ రావు, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, కూన సత్యం గౌడ్, నజిరుద్దీన్, శ్రీధర్ ఆచారి, గిరి నాయుడు, అక్బర్, మణి గౌడ్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు రేష్మ, స్వరూప గౌడ్, గౌడ సంఘం నాయకులు పి కిషోర్ గౌడ్, విజయ కుమార్ గౌడ్, ప్రేమ్ కుమార్, గౌడ్, జి వినోద్ కుమార్ గౌడ్, శివరాం గౌడ్, రాజశేఖర్ గౌడ్, ఎస్ వెంకట్ గౌడ్, నితీష్ గౌడ్, మణికంఠ గౌడ్, పి సాగర్ గౌడ్, భీమా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యాసరచన పోటీలు పరిశీలించిన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



నారాయణపేట,డిసెంబర్ 1,( నగర నిజం ):నారాయణపేట జిల్లాలోని మక్తల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల సందర్భంగా పునరుద్ధరించబడిన వనరులు అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు గౌరవ శ్రీ డా. వాకిటి శ్రీహరి హాజరై విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ తెలిపారు. పోటీల్లో విజయం సాధించేలా వారిని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లక్ష్మారెడ్డి ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మక్తల్ నియోజకవర్గంలోని శ్రీ సాయిబాబాఆలయం, శ్రీశ్రీశ్రీ ఉమామహేశ్వర స్వామి వారి ఆలయం మరియు సంఘం మండ ఆంజనేయ స్వామి వారి దేవాలయంలో కార్తీకమాసం అమావాస్య సందర్భంగా స్వాముల వారి దీపోత్సవ కార్యక్రమంలో మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ శ్రీ వాకిటి శ్రీహరి దంపతులుమొక్కలను తీర్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలకృష్ణారెడ్డి మాజీ జెడ్పిటిసి లక్ష్మారెడ్డి మాజీ ఎంపీపీ చంద్రకాంత్ గౌడ్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన విజయెత్సవాల్లో భాగంగా యాలాల్ మండలంలో వివిధ గ్రామాలలో అభివృద్ధి పనులకు శంకుస్థాప నలు చేసిన ఎమ్మెల్యే

**ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కింది**



నగర నిజం తాండూర్ ప్రతినిధి డిసెంబర్ 1:ప్రజా పాలన విజయెత్సవాల్లో భాగంగా వికారాబాద్ జిల్లా యాలాల్ మండలంలోని వివిధ గ్రామాలలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి శంకుస్థాపనలు చేసారు. మండల పరిధిలోని కొకట్, రాఘపూర్, నాగసముందర్, అన్నసాగర్, బాణాపూర్, రాస్నం, బాగాయిపల్లి, అచ్యుతాపూర్, ముద్దాయి పేట్ తదితర గ్రామాలలో పర్యటించి, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..పదేళ్ల బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో కేవలం కల్వకుంట్ల కుటుంబం మాత్రమే బాగుపడిందని.., ప్రస్తుత ఇందిరమ్మ రాజ్యంలో ఏడాది పాలనలో అన్ని వర్గాలకు న్యాయం జరిగిందని అన్నారు. 50 వేల మంది నిరుద్యోగులకు నియామక పత్రాలు అందించి ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని స్పష్టం చేశారు. ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీ, సన్నరకం వడ్లకు బోనస్ 500 రూ.లు ఇవ్వడం జరిగిందని,తాండూర్ లో పెండింగ్ లో ఉన్న రహదారుల నిర్మాణం ప్రారంభమైనాయని.. ప్రతి గ్రామం నుంచి మండల కేంద్రానికి రోడ్డు పనులు పూర్తి చేస్తామన్నారు. విజయోత్సవాల్లో యాలాల్ మండలంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కు శంకుస్థాపన చేయడం జరుగుతుందని. మండలంలో 2.75 కోట్ల రూపాయలతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపనలు చేసినట్లు తెలిపారు.రాష్ట్రంలో విద్యా వ్యవస్థలో వస్తున్న మార్పులు చూసి ఓర్వలేక బి ఆర్ ఎస్ నాయకులు గురుకుల పాఠశాలపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు.విద్యార్థులకు కాస్మోటిక్స్ చార్జీలు పెంచిన ఘనత కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘనతేనని చెప్పారు.పదేళ్లు కెసిఆర్ జుంటుపల్లి ప్రాజెక్టు లో తట్టేడు మట్టి తీయ్యలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత జుంటుపల్లి, శివసాగర్ ప్రాజెక్టుల పై దృష్టి సారించడం జరిగిందని.. రానున్న 5 ఏళ్లలో చివరి ఆయకట్టు వరకు నీరు అందిస్తామని వివరించారు.ఈ కార్యక్రమం లో తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, వైస్ చైర్మన్ నర్సిరెడ్డి, యాలాల పిఏసిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, యాలాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సిరెడ్డి, మాజీ అధ్యక్షులు అయ్యాగాళ్ల బీమయ్య, తాండూర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ కుమార్, హన్మంతు, మాజీ ఎంపీపీ కరణం పురుషోత్తంరావు, అక్బర్ బాబా, వాషిత్ ఖాన్, బస్వరాజ్, ఆరీఫ్ హుస్సేన్, రమేష్ కుమార్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు రమేష్ ముదిరాజ్‌కి సన్మానం



రంగారెడ్డి జిల్లా/నగరనిజం: రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండలం అబ్దుల్లాపూర్ గ్రామంలో జనరల్ బాడీ మీటింగ్ నిర్వహించడం జరిగింది.... కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు రమేష్ ముదిరాజ్ మాట్లాడుతూ చెరువులు కుంటలు ఎలాంటి కబ్జాలు కాకుండా చూడవలసిన బాధ్యత మన అందరిపై ఉండాలని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.... చెరువుకు వచ్చే కాలువలు కబ్జాలు కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలసిన జాగ్రత్త మనందరి పైన ఉందని తెలియజేయడం జరిగింది.

## కామ్రేడ్ బాల మల్లేష్ ఆకస్మిక మరణం వామపక్ష ఉద్యమానికి తీరని లోటు.

**సిపిఐ, సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శిలు ఉమా మహేష్ కీలుకాని లక్ష్మణ్.**



కుత్బుల్లాపూర్,డిసెంబర్ 1,( నగర నిజం):సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ బాల మల్లేష్ ఆకస్మిక మరణం రాష్ట్ర వామపక్ష ఉద్యమానికి తీరని లోటని సిపిఐ, సిపిఎం మండల కార్యదర్శిలు ఉమా మహేష్ కీలుకాని లక్ష్మణ్ అన్నారు ఆదివారం జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతాలు హమాలీ యూనియన్ అడ్డా దగ్గర కామ్రేడ్ బాల మల్లేష్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించరు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కామ్రేడ్ బాల మల్లేష్ విద్యార్థి ఉద్యమం నుంచి యువజన కార్మిక రాష్ట్ర జాతీయ సంఘాలకు నాయకత్వం వహించి అనతి కాలంలోనే పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా జాతీయ కౌన్సిల్ మెంబర్ గా ఎదిగి విద్యార్థి యువజన కార్మిక పేదల పక్షాన పోరాడినటువంటి వ్యక్తి కామ్రేడ్ బాల మల్లేష్ అని రాష్ట్రంలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని రంగారెడ్డి జిల్లా లో ప్రభుత్వ భూములు గుర్తించి పేదలకు నివాస స్థలం కోసం ఇవ్వాలని పోరాడేనటువంటి వ్యక్తి అని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు, ఈ దేవదానం ఎండి జాకీర్ హుస్సేన్ కరుణాకర్ భాష, దుర్గానాయక్, వీరేష్ సిపిఐ జిల్లా నాయకులు కే.స్వామి. హరినాధరావు. నరసింహారెడ్డి చంద్రకాంత్, సుంకిరెడ్డి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE